## బీఆర్ఎస్‌తోనే బీసీలకు సముచిత న్యాయం

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు సంతోష్

ఆలేరురూరల్, మార్చి 25 : ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు తగిన సీట్లు కేటాయించి సముచిత న్యాయం చేశారని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు పరిదె సంతోష్ అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భువనగిరి ఎంపీ అభ్యర్థిగా బీసీ అయిన క్యామ మల్లేశ్‌ను ప్రకటించడం హర్షణీయమన్నారు. భువనగిరి పార్లమెంట్ స్థానంపై గులాబీ జెండా ఎగురవేసేందుకు అన్ని గ్రామాల నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

ఆయన వెంట బీఆర్ఎస్ రాఘవాపురం గ్రామశాఖ అధ్యక్షుడు కరికె మల్లేశం, నాయకులు తుంగ మల్లేశ్, మద్దెల నరేశ్, మామిడాల పరషురాములు, జవ్వాజీ ప్రదీప్, నర్సింహులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

భూదాన్‌పోచంపల్లిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 25 : పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం స్వామివారి జన్మ దినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారంకి మేలుకొలుపు , మహాగణపతి హోమం, ఉషా పూజ, దీపారాధన, అష్టాభిషేకాలు, మహా దీపారాధన, పడునేట్టంబడి నిర్వహించారు. అయ్యప్ప భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం ప్రతినిధులు రాపోలు రామచంద్రం, ఎన్నం శివకుమార్, మెరుగు గోపాల్‌యాదవ్, గంగాపురం వెంకటేశ్, దోర్నాల గణేశ్, జల్లా వెంకటేశ్, తండా వెంకటేశం, కొట్టం కరుణాకర్‌రెడ్డి, జగన్ పాల్గొన్నారు.

## వైభవంగా రామలింగేశ్వరస్వామి కల్యాణం

రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు

మోత్కూరు, మార్చి 25 : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం తెల్లవారు జామున స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. స్వామి వారిని పెండ్లి కొడుకుగా, భవానీదేవిని పెండ్లి కూతురుగా ముస్తాబు చేసిన అర్చకులు కల్యాణ తంతును జరిపించారు. స్వామివారి కల్యాణాన్ని చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి ఏటా కాముని పౌర్ణమి రోజున స్వామి వారి కల్యాణం నిర్వహిస్తారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులు స్వామి వారిని శావపై మోసుకుంటూ ఆదివానం రాత్రి మున్సిపాలిటి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం రాత్రి పాత గ్రామంలోని గడి బజారులోని కూడలీలో కాముని దహనం నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము వరకు భక్తులు స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని వీధుల్లో ఊరేగించారు. పట్టణ ప్రజలు మంగళహారతులు పట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణ తంతు అనంతరం స్వామి వారిని భక్తులు పల్లకి సేవ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవితా లక్ష్మీనర్సింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

### ముశిపట్లలో ప్రత్యేక పూజలు

మండలంలోని ముశిపట్లలోని బుగ్గరామలింగేశ్వరాస్వామి గుట్ట వద్ద కొలువుదీరిన అయ్యప్పస్వామి ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. మోత్కూరులోని అంగడి బజారులోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంతో అన్నదానం చేశారు.

## లక్ష్మీనారాయణస్వామి కల్యాణం



లక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, భక్తులు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 25 : పట్టణ కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయంలో ఆరాధన, హోమం, బలిహరణం నివేదన హారతి, పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, ఆలయ చైర్మన్ అంకం వినోద్, జిల్లా నాయకులు తడక వెంకటేశం, తడక రమేశ్,

కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



తుర్కపల్లి: నాగాయపల్లితండాలో గిరిజనులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రామన్నపేట : కక్కిరేణి గ్రామంలో హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి

# ఘనంగా హోలీ సంబురాలు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 25 : హోలీ పండుగను జిల్లా వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రజలు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సహజ రంగులు, గులాల్‌ను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పట్టణ ప్రాంతాల్లో యువత సందడి చేయడంతో కోలాహలం నెలకొంది. గ్రామాల్లో డప్పు చప్పుళ్ల మధ్య ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా కళాకారుల వేషధారణలు అలరించాయి. తుర్కపల్లి మండలం నాగయపల్లి తండాలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గిరిజనులతో కలిసి హోలీ సంబురాల్లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరి జీవితాలు రంగుల మయంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మండల కేంద్రాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు హోలీ సంబురాల్లో పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

చౌటుప్పల్‌రూరల్ : చౌటుప్పల్ పట్టణంలోని భవానీనగర్‌లో హోలీ సంబురాల్లో పాల్గొన్న మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం

గుండాల : మండలంలోని పాచిల్ల గ్రామంలో హోలీ ఆడుతున్న యువకులు

ఆత్మకూరు(ఎం) : హోలీ సంబురాలు జరుపుకొంటున్న చిన్నారులు

ఆత్మకూరు(ఎం) : శాంతినగర్ కాలనీలో హోలీ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

అడ్డగూడూరులో హోలీ ఆడుతున్న యువకులు, చిన్నారులు

బొమ్మలరామారం: హోలీ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు

భువనగిరి కలెక్టరేట్ : రాయగిరిలో హోలీ సంబురాల్లో పాల్గొన్న మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ చింతల కిష్టయ్య, స్థానికులు

భువనగిరి అర్బన్ : భువనగిరి పట్టణంలో హోలీ సంబురాల్లో పాల్గొన్న యువకులు

వలిగొండలో హోలీ జరుపుకొంటున్న యువకులు

భూదాన్‌పోచంపల్లిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న యువకులు

మోత్కూరు : హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

భువనగిరి : పట్టణంలోని గంజ్‌లో హోలీ ఆడుతున్న యువతులు, మహిళలు, చిన్నారులు

ఆలేరు రూరల్ : కొలనుపాకలో హోలీ వేడుకల్లో పాల్గొన్న కనకదుర్గయూత్ సభ్యులు

ఆత్మకూర్(ఎం) : హోలీ సంబురాల్లో నేతాజీ యువజన మండలి సభ్యులు

తుర్కపల్లిలో హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

అడ్డగూడూరులో..

## బాబోయ్.. గ్రామ సింహాలు

ఆత్మకూరు(ఎం) ప్రధానవీధిలో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు

ఆత్మకూరు(ఎం), మార్చి 25 : మండల కేంద్రంలో కుక్కల బెడద అధికమవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధుల్లో పదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ దారి వెంట వెళ్లే వారిని కరిచి గాయపరుస్తున్నాయని, వాహనాలు వెళ్లే సమయంలో కూడా వాటి వెంట పరిగెత్తుతూ దాడికి పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు కుక్కల ధాటికి భయపడి బయటికి వెళ్లేందుకు సాహసించడం లేదు.

స్కూలుకు వెళ్లే విద్యార్థులపై దాడి చేసి గాయపరుస్తున్నాయని తల్లిదండ్రులు పెర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే వీధి కుక్కల నివారణ కోసం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### రేపు మండల సర్వసభ్య సమావేశం

రామన్నపేట, మార్చి 25 : ఈ నెల 27న స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అధ్యక్షతన జరుగనున్నట్లు ఎంపీడీఓ యాకుబ్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

### 28 నుంచి పోచంపల్లిలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

భూదాన్‌పోచంపల్లి, మార్చి 25 : పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి పట్టణంలో పోచంపల్లి ప్రీమియర్ లీగ్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు గంజి యుగంధర్, ప్రధాన కార్యదర్శి ఆడెపు అరవింద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల జట్లు ఈ నెల 27న సాయంత్రం 6 గంటల వరకు రూ. 2వేల ఎంట్రీ ఫీజు చెల్లించి, రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ పక్కనగల గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గెలిచిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ. 25వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 12 వేలు అందించనున్నట్లు తెలిపారు. వివరాలకు ఎం. మహేశ్ సెల్ నం : 9912818556, ధర్మేందర్ 9010766130, శివశంకర్ 9494443586, సాయి తేజ 9848110059ను సంప్రదించాలని సూచించారు.

## క్రీడాకారుడికి స్నేహితుల ఆర్థిక సాయం



అనాజిపురంలో నర్సయ్యకు ఆర్థికసాయం అందిస్తున్న స్నేహితులు

మోత్కూరు, మార్చి 25 : మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు అయిల నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న అతడి మిత్రులు (మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల1991-92 పదో తరగతి బ్యాచ్) సోమవారం అతడిని పరామర్శించారు. రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సీనీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, పూర్వ విద్యార్థులు బత్తిని రామకృష్ణ, గూడ గణేశ్, ఆవుల వెంకటేశ్వర్లు, ముత్తినేని తిరుమలేశ్, గుండగోని రామచంద్రు, నోముల వెంకన్న, నర్సింహ, వెంకట్‌రెడ్డి, సతీశ్ పాల్గొన్నారు.